


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 2 ఫిబ్రవరి 2026 7 పేజీలు

# టికెట్ ఇస్తే... సరి
# లేకపోతే గోడ దూకేస్తాం






## - అన్ని పార్టీలకు ఇదే తలనొప్పి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోతే వెంటనే ఇంకొక పార్టీకి మారడానికి సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న పార్టీ టికెట్ ఇస్తే సరి... లేకపోతే మరో పార్టీ అభ్యర్థిగా అవతారం ఎత్తడానికి సిద్ధ పడుతున్న ఆశావాహులతో అన్ని పార్టీలకు తలనొప్పులుగా మారాయి. జనవరి 28 నుండి నామినేషన్ల ప్రారంభం కావడంతో చాలామంది అభ్యర్థులు ఒక్క పార్టీ అభ్యర్థిగా కాకుండా రెండు పార్టీల అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు మరి కొంతమంది ఒకటి రాజకీయ పార్టీ మరొకటి ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. ఒకవేళ కనుక మొదట అనుకున్న రాజకీయ పార్టీ తమకు టికెట్ ఇవ్వకపోతే వెంటనే మరొక పార్టీ నుండి టికెట్ వచ్చేలా ఇప్పటినుండే ప్రయత్నాలు చేస్తున్నారు. 2లో

### గోదావరి నదిలో
# చెత్త చెదారంతో దర్శనం

## - ఇబ్బందులు పడుతున్న భక్తులు
## - పట్టించుకోని అధికారులు

సూర్య రెంజల్ : 2లో





### ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల సంతాపం తెలిపిన
# నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే



## - నిషేధిత గంజాయి పై అధికారులు, ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలి..

సూర్య ఇందూరు

ఇటీవల విధి నిర్వహణలో భాగంగా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై గంజాయి అరాచక ముఠా జరిపిన దాడిలో తొమ్మిది రోజులపాటు చావు బతుకులతో (మిగతా 2లో)

### కుక్క కాటు ఇంజక్షన్ వేసిన
# కొద్దిసేపటికే చిన్నారి మృతి

## - మూడవ ఇంజక్షన్ రోజున చనిపోయిన చిన్నారి
## - భారీ బందోబస్తు నడుమ చిన్నారికి పోస్టుమార్టం
## - వైద్యుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బాధితుల ధర్నా

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి

కుక్క కాటు మందు కోసం వస్తే బాలిక ప్రాణాన్ని బలి తీసుకున్నారంటూ బాలిక తల్లిదండ్రులు బంధువులు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలిక మృతి చెందిందని ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో నివాసముంటున్న అర్చన రమేష్‌ల (మిగతా 2లో)






# టికెట్ ఇస్తే..... సరి లేకపోతే గోడ దూకేస్తాం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గతంలో రాజకీయ పార్టీల టికెట్ కోసం క్రియాశీల కార్యకర్తలు పోటీలు పడి నామినేషన్లు దాఖలు చేసేవారు కానీ టికెట్ ఒకరికి రావడంతో మిగతావారు పార్టీ నాయకులతో వాగ్వాదం చేసేవారు మరోసారి మీకు న్యాయం చేస్తామని హామీ ఇస్తే వారు అదే పార్టీలో ఉండేవారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉండే కొత్త నాయకులు ముందే రాజకీయ పార్టీల నాయకులకు అల్టిమేటంశీ ఇస్తున్నారు.. మీరు టికెట్ ఇస్తారా లేకపోతే నా దారి నేను చూసుకోవాలా...? అని ఎలాంటి శషబిషం లేకుండా రాజకీయ పార్టీల అధిష్టానానికి స్పష్టం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు సైతం మొదటి నుండి తమ పార్టీని నమ్ముకొని పనిచేసిన వారిని కాదని అన్ని " బలాలు " ఉన్న వ్యక్తికి పిలిచి మరి టికెట్లు ఇస్తున్నాయి. పార్టీని నమ్ముకుని పనిచేసిన కూడా తమకు టికెట్లు ఇవ్వడంలో అధిష్టానం డబ్బునే పరిగణలోకి తీసుకుంటున్నారని నిజమైన పార్టీ కార్యకర్తలు మదన పడుతున్నారు. దీంతో ఎవరు ఏ పార్టీలో ఉంటారు ఎప్పుడు మారుతారు తెలియని అయోమయ పరిస్థితి ప్రజల్లో నెలకొంది. పార్టీ నియమ నిబంధనలు కానీ, సిద్ధాంతాలపై నిబద్ధత గాని లేకుండా ఉన్న వ్యక్తుల సంఖ్య పెరగడంతో ఇలాంటి దుస్థితి దాపురించిందని పలువురు ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు.

# కుక్క కాటు ఇంజక్షన్ వేసిన కొద్దిసేపటికే చిన్నారి మృతి..

(మొదటి పేజీ తరువాయి)

కూతురు రెండు సంవత్సరాల ఆరు నెలల బాలిక క్రితారాశ్రీ కి కుక్క కాటు వేయడంతో ఇంజక్షన్ కోసం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. గతంలో రెండు డోసులు ఇంజక్షన్లు ఇచ్చారు. మూడో డోస్ ఇంజక్షన్ కోసం ఆదివారం ఆసుపత్రికి తీసుకురాగా ఇంజక్షన్ వేయించిన కొద్దిసేపటికే పాప కోమాల్లోకి వెళ్లినట్లు పాప తల్లిదండ్రులు అర్చన, రమేష్ తెలిపారు. ఈ విషయాన్ని వైద్యులకు చెప్పగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తమ పాప మృతి చెందిందని మృతురాలి తల్లిదండ్రులు బోరున విలపిస్తూ తెలిపారు. పాప మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు బంధువులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి వచ్చి వైద్యుల నిర్లక్ష్యంపై నిలదీశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆసుపత్రి పై రాళ్లు రువ్వడంతో పోలీసులు పెద్ద ఎత్తున



తరలివచ్చి బందోబస్తు నిర్వహించారు. బాలిక మృతికి కారకులైన వైద్యున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వాసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కామారెడ్డి ఇన్చార్జి డిఎస్పి శ్రీనివాసరావు, పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి, రూరల్ సీఐ రామన్, భిక్కనూర్ సిఐ సంపత్ కుమార్ ఎస్సైలు పెద్ద ఎత్తున వచ్చి పోలీస్ బలగాలతో చేరుకొని ఉదిరిక్తత పరిస్థితిని తగ్గించారు.బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని సముదాయించే ప్రయత్నం చేశారు. 5 గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు సమయ స్ఫూర్తిగా వ్యవహరించి తగిన న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బాలిక కుటుంబ సభ్యులు పోస్టార్టం నిర్వహించేందుకు అంగీ కరించారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కేసు నమోదు చేస్తామని పోలీసులు బాలిక తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## కెసిఆర్ కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు

**సూర్య- బిక్కనూర్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ, ఆదివారం మండల బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య సాధింపు లకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే మండలంలోని ర్యాగట్లపల్లి, కాచాపూర్ తదితర గ్రామాలలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో ప్రజల దృష్టిని మార్చేందుకు మాజీ ముఖ్యమంత్రికి సిట్ నోటీసులు అందజేశారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మాజీ సర్పంచులు తునికి వేణు, పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మధుమోహన్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, పార్టీ నాయకులు బూమ్ రెడ్డి, అందే మహేందర్ రెడ్డి, అంబల్ల మల్లేశం, బోడ నరేష్, సరస్వతి ప్రభాకర్, బాలా గౌడ్, సిద్ధ గౌడ్, తక్కల్ల మధు, బసవయ్య, ఆశ రమేష్, రవీందర్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ టి వెంకటేశ్వర్లు.**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరం లింగాయపల్లి గ్రామంలో ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో, ఐదవ రోజు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గల టాయిలెట్లు వాటి పరిసరాలు శుభ్రం చేశారు .ఈ సందర్భంగా రెండవ సెషన్ కు వక్తగా హాజరైన ఎన్ఎస్ఎస్ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వాలంటీర్లు అందరూ సమాజం కోసం, దేశ రక్షణ కోసం సిద్ధంగా ఉండాలని , నిస్వార్థంగా చేయడానికి ముందుండాలని, ఎన్ఎస్ఎస్ లక్ష్యం జాతీయ ఐక్యతను పెంపొందించడమేనని, ప్రత్యేక శిబిరం యొక్క ఆవశ్యకతను వివరంగా తెలియజేశారు . ఈ కార్యక్రమములో వాలంటీర్లు పాల్గొన్నారు.



## కెసిఆర్ పై రాజకీయ వేధింపులు నశించాలి

**సూర్య రెంజల్**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ వేధింపులు నశించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేషుగారి భూమా రెడ్డి అన్నారు. ఆదివారం రెంజల్ మండలం లోని సాటపూర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేవలం కక్ష పూరిత రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర నిర్మాత కేసీఆర్ పై కుట్రలు చేయడం మానుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎకార్ పాషా, మాజీ సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ ఫిరోజ్, బిఆర్ఎస్ నాయకులు భూమయ్య,ముఖిద్,హన్మాశీడ్లు, రఫిక్, సురేష్, శ్రీకాంత్, ఆవేజ్,ఖలీద్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విచారణ పేరుతో వేధింపులు...

**సూర్య,భీమ్‌గల్ :**



తెలంగాణ ఉద్యమ సారధిగా, రాష్ట్ర సాధకుడిగా, రెండు విడుతల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన కేసీఆర్ నీ సిట్ విచారణ పేరిట వేధింపులకు గురిచేస్తున్నారని మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనను గాలికి వదిలేసి కక్ష రాజకీయాలతో కాలయాపన చేయడం దారుణమని ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయి. పాలకులు పాలనను మెరుగుపరచాల్సింది పోయి సంక్షేమం సమృద్ధి సాధన పై దృష్టి నిల్పాల్సింది పోయి పాలన చేతగాక ఈ తరహా కక్ష రాజకీయాలకు తెర లేపుతున్నదని మండల నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య ,మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పీటిసి చౌటుపల్లి రవి, సొసైటీ చైర్మన్ శివసారీ నర్సయ్య ,శర్మ నాయక్, తుక్కాజి నాయక్ మాజీ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

పోరాడుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచిన ఆమెకు సంతాపం తెలుపుతూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిషేధిత గంజాయి ఏరివేత కోసం తను నిర్వహిస్తున్న విధుల్లో భాగంగా ఆమెను తీవ్రంగా దాడి చేయడాన్ని బిజెపి పార్టీ తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గం గంజాయి రహిత జిల్లాగా ఉండేటట్లు ఎక్సైజ్ అధికారులు ఇకపై గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించి ఎన్నో కలలు కన్న కానిస్టేబుల్ సౌమ్య తొమ్మిది రోజులపాటు చావు బతుకులతో పోరాడి శనివారం రాత్రి మరణించారనే వార్త తనకు ఎంతో బాధ కలిగించిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి వహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అన్నారు. అలాగే ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## గోదావరి నదిలో చెత్త చెదారంతో దర్శనం

**సూర్య రెంజల్ :**

పవిత్రమైన గోదావరి నదిలో పేరుకుపోతున్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, మరియు పారిశ్రామిక రసాయన జలాలు తీవ్ర పర్యావరణ ముప్పుగా కలిగిస్తున్నాయి. నదిని మురికి కూపంగా మార్చడమే కాకుండా, త్రివేణి సంగమ గోదావరి నది ప్రాంతాల్లో ఒడ్డున చెత్తను తగులబెట్టడం వల్ల ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదాలు సంభవిస్తున్నాయి.పర్యావరణ ప్రభావంతో గోదావరి నదిలో ప్లాస్టిక్, రసాయన వ్యర్థాల వల్ల నీరు కలుషితమవుతోంది. నది ఒడ్డున చెత్తను తగులబెట్టడం, నిల్వ ఉండటం వల్ల స్థానికులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు డంపింగ్ యార్డులకు తరలించాల్సిన చెత్తను నది ఒడ్డునే వదిలేయడం వల్ల దోమలు, దుర్వాసన విజృంభిస్తున్నాయి. పుష్కరఘాట్లతో పాటు నది ఒడ్డున పేరుకుపోయిన చెత్తను జెసిబిలతో తొలగించాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.నదిని, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారానే గోదావరి పవిత్రతను, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు భక్తులు వాపోయారు.

## ఘనంగా కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ 50వ వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన ఘనంగా కొనసాగింది. వివిధ కుల సంఘాల సభ్యులు అందంగా అలంకరించిన ఎడ్లబండ్లను పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ఆలయం చుట్టూ తిప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి బాధాకరం

**- సంతాపం ప్రకటించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడిన సౌమ్యను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసిందని, చికిత్స పొందుతూ మృతి చెందడం దురదృష్టకరం అన్నారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, సౌమ్య మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్షే

## - మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**సూర్య బాన్సువాడరూరల్**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్షసాధింపులలో భాగమేనని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్రంగా ఆరోపించారు.కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ (గులాబీ దండు) ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమా ల్లో భాగంగా బాన్సువాడ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆయనకు వ్యతిరేకం గా నినాదాలు



చేశారు.మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో బాన్సువాడ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండి పడ్డారు.ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని అవమానించడం సరి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలపై కక్షసాధింపులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని విమర్శించారు. కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు.త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, జుబేర్, నార్ల రత్నకుమార్, ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై రాజకీయ కక్షసాధింపులు ఆపాలి

## - నసురుల్లాబాద్‌లో బీఆర్ఎస్ రాస్తారోకో

**సూర్య నసురుల్లాబాద్**

బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీ ఆందోళననిర్వహించారు.మండల కేంద్రంలో నల్ల జెండాలతో పెద్ద సంఖ్యలో గుమికూడిన గులాబీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించడంతో సుమారు 15 నిమిషాల పాటు రహదారులపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచి పోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో వాహన దారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు



మాట్లాడుతూ పాలన చేతకాక ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారం టీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్‌పై రాజకీయ వేధింపులకు దిగుతోందని తీవ్రంగా మండిపడ్డారు. సిట్ విచారణ పేరుతో అక్రమంగా కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడం,ఫోన్ టాపింగ్ అంశాన్ని వక్రీకరించి బీఆర్ఎస్ ప్రతిష్టను దిగజార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌ను ముట్టు కుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు.గులాబీ జెండాను,గులాబీ నాయ కత్వాన్ని అణిచివేయాలన్న ప్రయత్నాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు. కేసీఆర్ జోలికి వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిరసన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, గంపల శంకర్ రమేష్, ఉప్పర సాయిలు, మోసిన్, కనుకుంట్ల శ్రీను, లక్ష్మణ్, కుమార్, రాజు రాథోడ్, భూమయ్య, షఫీ సాయిలు, అల్లం గంగారం, రవి,శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

**సూర్య,భీమ్‌గల్**



తనకి అవకాశం ఇస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని మల్లెల రాజశ్రీ లక్ష్మణ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. ఆదివారం తొమ్మిదో వార్డు లోని శివ గల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడిగా ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం చేయాలో తెలిసిన నాయకుడిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ గా రెండేండ్లు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి చేసిన సేవలను గుర్తు చేశారు. యువతకు, మహిళలకు, సంఘాల అభివృద్ధి కొరకు తాను ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తనకు మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి ఫోన్ లిఫ్ట్ చేసే నాయకులను గుర్తించాలని, మాటలు చెప్పి పబ్బం గడుపుకునే వారిని దూరం ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా శివ గల్లితో పాటు తొమ్మిదో వార్డు లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ సహకారంతో తొమ్మిదో వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఆయన వెంట శివ గల్లీ యువకులు, మహిళలు ఉన్నారు.

## కల్కి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద ఆదివారం కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్కి సేవా సమితి సభ్యులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్కి సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సర్పంచ్ ను సన్మానించిన డిఎస్పి కార్యకర్తలు

**సూర్య-నవీపేట్**



మండలంలోని నాళేశ్వర్ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎంపికైన సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉప సర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్ లను గ్రామానికి చెందిన ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మహారాజు మాట్లాడుతూ. విశారదన్ మహారాజ్ చేసిన 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో ప్రతి కుల చరిత్రను తెలియజేస్తూ అగ్రవర్ణాలు చేస్తున్న దోపిడిని ప్రజలకు వివరించారని తెలిపారు. 2025 మార్చ్ 30న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ని స్థాపించి 2025 ఏప్రిల్ 14న ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన లక్ష కిలోమీటర్ల మా భూమి పాదయాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు రాకేష్ మహారాజ్, జ్ఞానోద్దయ్ మాహారాజ్, ప్రవీణ్ మాహారాజ్, రాజేశ్వర్ మహారాజ్, ప్రదీప్ మహారాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సంఘ భవన నిర్మాణంకు నిధులు మంజూరు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**

ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామ మహిళా సంఘ భవన నిర్మాణం కొరకు రూ.10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఆదివారం రోజు ఉదయం గ్రామ మహిళా సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డికి గ్రామ మహిళా సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏట్టెం మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదికి భక్తుల తాకిడి

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి భక్తులు తాకిడి ఏర్పడింది. ఆదివారం మఘ పౌర్ణమిని పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు జిల్లాలోని నలుమూలల నుండి మరియు మహారాష్ట్ర నుండి భారీ ఎత్తున తరలివచ్చి నదిలో స్నానాలు ఆచరించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. నది ప్రాంతంలో పిండి వంటలను చేసుకొనీ, నదిలో తేప్పలను వదిలి మొక్కులను చెల్లించుకున్నారు. గోదావరి నది ఒడ్డున గల శివాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న విస్లావత్ బన్నీ

**- చాలా అరుదుగా లభించే రక్తం గ్రూపు**

**- మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే..!**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రుక్కవ్వ (48) కు ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విస్లావత్ బన్నీ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని,ప్రతిరోజు 10 నుండి 20 యూనిట్ల రక్తాన్ని అందజేస్తున్నామని,సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు. మానవ జీవితానికి సార్థకత సేవా సేవా మార్గమే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరిగి ఆపదలో ఉన్న వారికి సహకరించాలని అన్నారు. రక్తదాత విస్లావత్ బన్నీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంజీవ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సంగం అధ్యక్షులు

**సూర్య ఇందూర్**



ఇటీవల మరణించిన జిల్లా పట్టణ రెడ్డి సంక్షే మ మ సంగం అధ్యక్షు లు గాధరి సంజీవ్ రెడ్డి సతీమణి స్వరూప రాణి మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు సంతోష్ రెడ్డి మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి కరుణాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవరెడ్డి కుటుంబానికి మరో ధైర్యం ఇవ్వాలని ఆయురారోగ్యాలతో ఆయురారోగ్యాలతో కోరుకుంటూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారితో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ నల్ల సుభాష్ రెడ్డి, అన్నం నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడే జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష

**సూర్య ఇందూర్**


రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలను మన నిజామాబాద్ జిల్లాలో కేర్ డిగ్రీ కాలేజీ, నిజామాబాదు నందు ఉదయం 10:30 నుండి 12 గంటల 10 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష అనంతరము జిల్లా స్థాయిలో సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసి ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు శ్రీధర్ మరియు ప్రధాన కాదరి కార్యదర్శి రామకృష్ణ గారు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు పెద్దపీట

**- రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ వేల కోట్ల నిధులతోనే తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ స్పష్టంగా చాటిచెప్పింది.దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా ఉన్న హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఆరోపణలు చేస్తూ కాలం వృథా చేస్తే, కేంద్ర ప్రభుత్వం మాత్రం అభివృద్ధికి అవసరమైన నిధులు, విధానాలు, అవకాశాలు అందిస్తోంది.అర్బన్ ఛాలెంజ్ ఫండ్ – మాటల కాదు, మెట్రోకు నిధులు పట్టణాభి వృద్ధి కోసం ప్రకటించిన 1 లక్ష కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద హైదరాబాద్‌కు కీలక అవకాశాలు కల్పించారు.ఈ ఫండ్ ద్వారా హైదరాబాద్ మెట్రో ఫేజ్–2,2ఎ,2బి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.ట్రాఫిక్ సమస్యలపై రాజకీయాలు చేసినవారు, ఇప్పుడు కేంద్రం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకో వడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆర్ ఆర్ఆర్ దక్షిణ భాగానికి లైన్ క్లియర్ – అభివృద్ధికి అడ్డంకి ఎవరు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రీజినల్ రింగ్ రోడ్ ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగానికి లైన్ క్లియర్ చేయడం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక తకు నిదర్శనం. ఈ ప్రాజెక్ట్ ద్వారా – హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలకు సమగ్ర అభివృద్ధి పరిశ్రమల వికేం ద్రీకరణ రైతులకు భూముల విలువ పెరుగుదల యువతకు ఉద్యోగ అవకాశాలు సాధ్యమవు తాయి.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, అనుమతుల పేరుతో అడ్డంకులు పెట్టడం మానుకోవాలి. 40 వేల



కోట్ల సెమీకండక్టర్ మిషన్ 2.0 – హైదరాబాద్‌కు హైటెక్ భవిష్యత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కోసం 40 వేల కోట్లు కేటాయించడం ద్వారా హైదరాబా ద్‌ను హైటెక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చే దిశగా కేంద్రం పెద్ద అడుగు వేసింది.కేంద్రం అవకాశాలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవు తోంది. బయోఫార్మా శక్తి – హైదరాబాద్ ఫార్మా రాజధానికి కేంద్ర బలం ప్రపంచ ఫార్మా రాజధానిగా గుర్తింపు పొందిన హైదరాబాద్‌కు మరింత బలం చేకూర్చేందుకు 'బయోఫార్మా శక్తి' పథకం కింద 10 వేల కోట్లు కేటాయించారు.

# అమరుడు కామ్రేడ్ గంగుల నర్సన్న

**- స్మారక స్తూపం కరపత్రం విడుదల**

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా కేంద్రం నాలుగవ డివిజన్ మాధవ నగర్ కామ్రేడ్ గంగుల నర్సన్న కాలనీలో సిపిఐ (ఎంఎల్) నాయకులు తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరుడు కామ్రేడ్ గంగుల నర్సయ్య స్మారక స్తూపం నిర్మాణ కోసం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు కులి సంఘం రాష్ట్ర కోశాధికారి భామండ్ల రవీందర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఎర్రజెండా పట్టుకొని దొరల ఘడియలపై ఎర్రజెండా ఎగిరేసిన కామ్రేడ్ నర్సన్న విప్లవోద్యమంలో పనిచేస్తూ రహస్య



జీవితం గడిపాడు అదేవిధంగా ప్రజల కోసం నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో రాష్ట్రాలలో కార్యక్రమాలకు పాల్గొని ఆ కార్యక్రమాల సారాం శాన్ని ప్రజలకు వినిపిస్తూ నిజాంబాద్ జిల్లాలో పేద ప్రజల కోసం పేద ప్రజలను ఏకం చేసి ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఏకం చేసి ఇండ్ల స్థలాలు కోసం నిరుపేద కుటుంబాల కోసం ఇండ్ల స్థలాలు ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు పంచడం జరిగింది . ఈ సందర్భంగా తాను నిరంతరం విప్లవ జీవితం గడుపుతూ చని పోయేంతవరకు పేద ప్రజల కోసం పనిచేయడం జరిగింది తన పోరాటాన్ని తన ఆశయాన్ని ఆచరణలో పెడుతూ తన నిర్మించిన కాలనీలో తన కోసం స్థూప నిర్మాణం చేపట్టాలని ఈరోజు నర్సన్న కాలనీలో కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలు ఆర్థిక సహా య సహకారాలు అందించి స్తూప నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**- సత్య నారాయణ కమాండెడ్ ,7th బేటాలియన్ తెలంగాణ**

**సూర్య ఇందూర్.**

శ్రీ చైతన్య విద్యాసంస్థల Dr. B S రావు జోనల్ స్థాయి క్రీడలు స్థానిక రాజరం స్టేడియం నగరం నందు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిలుగాా సత్యనారాయణ కమాండెడ్ ,7th బెటాలియన్ తెలంగాణ. విచ్చేసి జ్యోతి ప్రజ్వాలణ గావించారు. మొత్తం ఈ క్రీడలలో 7 బ్రాంచ్ లు నుండి విద్యార్థులు దాదాపు 800 మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఈ క్రీడలు అనేవి పరిష్కరించే మార్గాన్ని సూచిస్తాయి అనే వివరించారు. చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మా విద్యార్థులు చదవడం కాకుండా




అన్ని రకాలుగా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని దానికి నిదర్శనంగా ఈ వార్షిక ఆటల పోటీలు నిర్వహిస్తూ, నేటి యాంత్రిక జీవితంలో విద్యార్థులు చదువులకు అంకితం అవుతున్నారని వారికి ఇలాంటి ఆటలు ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. సత్యనారాయణ విద్యార్థులలో విజయం పట్ల పట్ల అభిరుచికి, విద్యార్థుల మధ్య ఐక్యతకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని, విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు తోడ్పడతాయని ఆయన అన్నారు.AGM మహిపాల్ రెడ్డి ప్రతి రంగంలోనూ విద్యార్థులు రానిచేలా సాధికారత కల్పించే విధంంగా స్పోర్ట్స్ హెల్ప్ అవుతాయాన్ని అన్నారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, కోకో, త్రోబాల్, చెస్,క్యారమ్స్, మరియు 100మీ రన్నింగ్ వంటి క్రీడలు లో పోటీ పడతారని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు గౌరవ వందనాన్ని స్వీకరించి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో AGM అరవింద్(మంచిర్యాల జోన్) రాజు(కరీంనగర్ జోన్),ఐవీ సాధశివ రెడ్డి,పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ గౌడ్,లత, చరణ్, స్వప్న, శ్రీనివాస్ రావు,అశ్విని, హర్ష వర్ధని,ఏూ ప్రదీప్ గౌడ్, జోనల్ాజు, రాజేందర్, శ్రీకాంత్,సాగర్, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు.

# కమ్మసంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య బోధన్**



2026 సంవత్సరం నుండి 2029 వరకు బోధన్ కమ్మ సంఘం కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా అందరి సమక్ష ంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా పల్లెంపాటి శివన్నారాయణ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి, ఉపాధ్యక్షులు గంగవరపు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు వెలగ తిలక్, ప్రధాన కార్యదర్శి దావులూరి హరనాథ్ బాబు, కోశాధికారి పల్లెంపాటి శ్రీధర్, సయుక్త కార్యదర్శి ఎలవర్తి రవీంద్ర బాబు, సయుక్త కార్యదర్శి రెడ్డి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి మద్దినేని శ్రీనివాసరావు లను ఎన్నుకున్నారు.

# గ్రామ సర్పంచ్ కు సన్మానం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని శివయ్య పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో పంచాయతీ సర్పంచిగా గెలుపొందిన బక్కి సంధ్య బాలరాజ్ ను ఆదివారం ముదిరాజ్ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి అని కోరారు.

# అధికారులు,పోస్టల్ బ్యాలెట్ ను, వినియోగించుకోండి

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు.లో భాగంగా, అధికారులు అర్హతగల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో గల అర్హతగల ఉద్యోగ ఉపాధ్యాయుల పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకో వాలని మున్సిపల్ కమిషనర్ ఏ.మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు పోస్టల్ బ్యాలెట్ పేపర్ కొరకు దరఖాస్తులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎల్లారెడ్డిలో అందుబాటులో ఉన్నాయాని తెలిపారు.

# చిరుత పులి దాడిలో కుక్క మృతి

**- భయాందోళనలో వడ్డేపల్లి గ్రామస్తులు**

**- పట్టించుకోని అటవీశాఖ అధికారులు**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో చిరుత పులి దాడితో కుక్క మృతి చెందిన సంఘటన ఆదివారం కలకలం రేపింది. వడ్డేపల్లి గ్రామానికి చెందిన గుల సాయిలు అనే రైతు గ్రామ శివారు లోని పటేల్ చెరువు కింద ఉన్న తన సొంత వరి పంట పొలం వద్ద శనివారం రాత్రి పెంపుడు కుక్క ను తన వరి పొలం వద్ద కట్టేసి ఇంటికి తిరిగి వచ్చాడు. ఆదివారం ఉదయం కుక్కకు ఆహారం తీసుకెళ్లి చూడగా అప్పటికే కుక్క మృతి చెందింది. చిరుత పులి దాడితో కుక్క శరీరంలోని వెనుక భాగం మొత్తం తినడంతో కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. గతంలో సంఘటన స్థలానికి సమీపంలోనే చెరువు ముందరి తాండ వద్ద లేగ దూడను చిరుత పులి దాడి చేసి చంపేసిన సంఘటన వెలుగు చూసింది. అప్పట్లో అడవి శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి చిరుత పులి కాళ్ళ అడుగు ఆనవాళ్లను పరిశీలించారు నాటి నుండి నేటి వరకు అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. వడ్డేపల్లి శివారులోని అడవి ప్రాంతంలోకి వడ్డేపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన మాగి, గోర్గల్, జక్కాపూర్, నర్సింగరావు పల్లి, మంగళూర్ గ్రామాల నుండి మేత కోసం పశువులను మేకలను గొర్లను తీసుకొస్తూ ఉంటారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న పంట పొలాల రైతులు సైతం భయాందోళనకు గురవుతున్నారు. పంట పొలాల వద్దకు వెళ్లాలంటేనే బిక్కు బిక్కుమంటూ వెళుతూ గడుపుతున్నారు. చిరుత పులి మనుషులను చంపితే కానీ అటవీ శాఖ అధికారులు స్పందించరా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుతపులి భారీ నుండి తమను రక్షించాలని వడ్డేపల్లి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# సామాజిక బాధ్యతతోనే సమసమాజ నిర్మాణం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్.**

సమసమాజ నిర్మాణంలో విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్.ఎస్.ఎస్ చైర్మన్ డాక్టర్ కె. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో వేల్పుగొండ గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది.శిబిరంలో భాగంగా రెండవ రోజు వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్ గంభీరావు ఆధ్వర్యంలో గ్రామంలోని కాలనీలో భారీ శ్రమదానం నిర్వహించారు. రోడ్లపై ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ తిరిగి అపరిశుభ్రత వల్ల కలిగే అంటువ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పరిచారు. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని అపరిశుభ్రతే రోగాలకు మూలం అని,ఆరోగ్యమే మహాభాగ్యమని విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభ,సాగర్ రావు, ఉపసర్పంచ్ రవీందర్, వార్డు మెంబర్లు శ్రీధర్ రావు, ఎల్లయ్య, దేవ్ రాజు, అనిల్, రాములు, గ్రామ పారిశుధ్య సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# జనస్వామ్య దరహాస పుష్పం ఓటు

## తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
దేశ కీర్తి మణిదీపం ప్రజాస్వామ్య పునాదికి ఓటే కీలకమని ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వరమని ఓటు హక్కును వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. ఆదివారం కామారెడ్డి లోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనం లో తెరవే ఆధ్వర్యంలో నెలనెలా పున్నమి రోజు నిర్వహించే వెన్నెల కార్యక్రమం "ఎన్నిల ముచ్చట్లు" కార్యక్రమంలో ఈనెల ఓటు అనే అంశంపై నిర్వహించారు ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ సామాన్యుడి ఆయుధం రాజ్యాంగ వజ్రాయుధం



విలువల రక్షణ బంధం జన పరిరక్షణ సూత్రం ఓటు ఎదురులేని శక్తి అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై అవగాహన కలిగే ఉండాలన్నారు. ఎన్నిల ముచ్చట్లు కార్యక్రమం కవితలు రాసే వారికి ఒక శిక్షణ కార్యక్రమంగా ఉపయోగపడుతుందని యువ కవులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెలనెలా నిర్వహిస్తామని యువకులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓటు అంశంపై పలువురు కవులు తమ తమ కవితలను వినిపించారు. ఎన్నిల ముచ్చట్లు ప్రధాన సమన్వయకర్త ఎన్ని శెట్టి గంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమందిని ఈ కార్యక్రమం ఆకట్టుకుంటున్నదని కవులు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు మేధావులు పాల్గొన్నారు.

# సదాశివ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెపోటుతో మృతి

## - కుటుంబాన్ని పరామర్శించి, పాడె మోసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య కామారెడ్డి/సదాశివనగర్**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మర్కల్ గ్రామ మాజీ సర్పంచ్ జూకంటి సంగారెడ్డి (50) గుండెపోటు తో శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడ ంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా ఆయన సర్పంచిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి ఆపద సమయంలో ఆదుకున్న కుటుంబాలు కన్నీరు మున్నీరయ్యాయి. గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసు కున్న గ్రామస్తులు మండల ప్రజలు కన్నీరు మున్నీరుగా కంటతడి పెట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న సంగారెడ్డి ప్రతి ఒక్క కార్యకర్తతో చనువుగా గౌరవప్రదంగా ఉండేవారని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ జీవించేవాడని కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు జ్ఞాపకలను గుర్తు చేసుకుంటూ కన్నీరు మున్నీరయ్యారు. మండలం లోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు ప్రజలు ఆయన అంతిమ సంస్కార కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆదివారం సదాశివ నగర్ మండలం మర్కల్ గ్రామంలో ఆయన అంత్యక్రి యలు నిర్వహించారు. మండలంలో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎవరిని పలకరించిన కంటతడి పెట్టని వారు లేరు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మర్కల్ గ్రామానికి చేరుకుని, సంగారెడ్డి భౌతికకాయా నికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కన్నీళ్లు పెట్టుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాడె మోసి, చితికి నిప్పు పెట్టే వరకూ అక్కడే ఉండి, చివరి కార్యక్రమాల్లో పాల్గొని తన మానవీయతను చాటుకున్నారు. జూకంటి సంగారెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మృతి పార్టీకి, గ్రామ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జూకంటి సంగారెడ్డి కి చివరి వీడ్కోలు పలికారు.

# మాజీ సీఎం కేసీఆర్ కు ఇచ్చిన సిట్ నోటీసులు వెనక్కి తీసుకోవాలి

## - ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మ దహనం

**సూర్య, నాగిరెడ్డిపేట్**
తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇచ్చిన సిట్ నోటీసులను ప్రభుత్వం భేషరతుగా వెనక్కి తీసుకోవాలని నాగిరెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ఎదగలేకనే ప్రతిసారి ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో కెసిఆర్ తో సహా, బిఆర్ఎస్ నేతలకు సిట్ నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనంతరం స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ సంఘటన స్థలానికి వచ్చి నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు వంశీకృష్ణ గౌడ్, మహేందర్, నారాయణ, సాయిలు, నాయకులు రాజారెడ్డి, పుప్పాల నారాయణ, హన్మంత్ రెడ్డి, పరిశోధన్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్ గౌడ, సాయిలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన డిఎస్పి కార్యకర్తలు

**సూర్య-నవీపేట్**
మండలంలోని నాళేశ్వర్ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎంపికైన సర్పం చ్ ఆర్మూర్ లావణ్య, ఉప సర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్ లను గ్రామానికి చెందిన ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ప్రసాద్ మహారాజు మాట్లాడుతూ. విశారదన్ మహారాజ్ చేసిన 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో ప్రతి కుల చరిత్రను తెలియ జేస్తూ అగ్రవర్ణాలు చేస్తున్న దోపిడిని ప్రజలకు వివరించా రని తెలిపారు. 2025 మార్చ్ 30న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ని స్థాపించి 2025 ఏప్రిల్ 14న ఆదిలాబాద్ నుండి ప్రారంభమైన లక్ష కిలోమీటర్ల మా భూమి పాదయాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు రాకేష్ మహారాజ్, జ్ఞానోదయ్ మహారాజ్, ప్రవీణ్ మహా రాజ్, రాజేశ్వర్ మహారాజ్, ప్రదీప్ మహారాజ్ తో పాటు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

**సూర్యభీమ్‌గల్**
తనకి అవకాశం ఇస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని మల్లెల రాజశ్రీ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం తొమ్మిదో వార్డు లోని శివ గల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడిగా ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం చేయాలో తెలిసిన నాయకుడిగా తనను ఆదరించి గెలిపించ చాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ గా రెండేండ్లు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి చేసిన సేవలను గుర్తు చేశారు. యువతకు, మహి ళలకు, సంఘాల అభివృద్ధి కొరకు తాను ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తనకు మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి ఫోన్ లిఫ్ట్ చేసే నాయకులను గుర్తించాలని, మాటలు చెప్పి పబ్బం గడు పుకునే వారిని దూరం ఉంచాలని సూచించారు.

# మున్సిపల్ లో బీజేపీ జండా ఎగురవేస్తాం

## -పల్లె గంగారెడ్డి

**సూర్యభీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ పై బీజేపీ జండా ఎగురవేస్తామని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు.. ఆదివారం భీమ్‌గల్ లోని ఎల్. జె ఫంక్షన్ హాల్ లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారం లను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులకు మనోధైర్యం నింపారు. ఎలాం టి భయాలకు లొంగకుండా ఎన్నికల్లో దూసుకు పోవాలని సూచించారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, నరేంద్ర మోదీ పాలన పై ఇంటింటికీ ప్రచారం చేయాలన్నారు. బీజేపీ స్టేట్ కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అంటే నమ్మకం అన్నారు. అవినీతి రహిత పాలన కొరకు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీ ఎక్కువ సంఖ్యలో కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకుని మాజీ ఎంపీపీ కొండ గోదావరి ని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో ముందుకు వెళ్లాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పై ప్రచారం చేయాలని సూచించా రు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొంగలకు బుద్ధి చెప్పాలని, బీజేపీ ని గెలిపించా లని కోరారు. ఈ సమావేశం లో మున్సిపల్ ఇంచార్జి పూస రాజు, జిల్లా ప్రభారి కాంతరావు, సంగెపు అనిల్, నోముల నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు కనికరం మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నందు నిజామాబాద్ కార్పొ రేషన్ డిసిసి అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నగరంలోని 37 వ డివిజన్ కు చెందిన కరిపే శ్రీనివాస్ (టెంట్ హౌస్) ఆయన భార్య లావణ్య సుమారు 100 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీజేపీ లో కొనసాగిన శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిని చూసి, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని, ఇది రాష్ట్రంలో ప్రభుత్వ పాలనకు వస్తున్న ఆదరణకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిల్లీ భక్తవత్సలం, అష్రఫ్, సత్యనారాయణ గౌడ్, రమేష్, మారుతి, క్రాంతి, గంగమణి, లావణ్య, రమ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు .

# ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామంలో ఆదివారం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అల్లూరి సీతారామరాజు విగ్రహం ముందర ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఫోన్ ట్యాపింగ్ పేరుతో విచారణకు రమ్మని కాంగ్రెస్ ప్రభుత్వం వేదించడం సరికాదన్నారు. కేసీఆర్ కు ఇచ్చిన సిట్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీకొన్న బైకు ఒ యువకుడి మృతి

**సూర్య నవీపేట్ 02**



డివైడర్ ను ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. అబ్బాపూర్ (ఎం) గ్రామానికి చెందిన కాడం రమేష్ (35) తన ద్విచక్ర వాహనంపై నవీపేట్ నుండి సొంత గ్రామమైన అబ్బాపూర్(ఎం) కు వెళ్తున్నాడు. నవీపేట్ అభంగపట్నం గ్రామాల మధ్య బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కడం రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

**- శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య (24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత





కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.





# అచ్చమైన తెలంగాణ కవి మోతుకూరి అశోక్ కుమార్

**- మెలకువ తీరం పుస్తకావిష్కరణలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రచయితల సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రముఖ కవి మోతుకూరి అశోక్ కుమార్ రచించిన "మెలకువ తీరం" కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు విద్యా నగర్ లోని సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశపు హాలులో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. డాక్టర్ వి శంకర్ పుస్తక పరిచయం చేశారు. తెరసం కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుద్రంగి రమేశ్, సుప్పని సత్యనారాయణలు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముఖ్య అతిథి డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ లితెలంగాణ పల్లె నుడికారాన్ని, అస్తిత్వ భాషను, తెలంగాణ పలుకుబడులను ఒడిసి పట్టిన కవి మోతుకూరి అశోక్ కుమార్. మనిషి జీవితంలోని



విభిన్న పార్శ్వాలు, మనిషిని యాంత్రికంగా మార్చుతున్న దృశ్యాన్ని అద్భుతమైన కవిత్వంగా మలచారు. మూడు దశాబ్దాలుగా తనదైన శైలిలో నిబద్ధతతో కవిత్వం రాస్తున్న సృజన కారుడు మోతుకూరి అశోక్‌లి అన్నారు. సభాధ్యక్షులు నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ అశోక్ కవిత్వం ప్రజలలో సామాజిక స్పృహను, ప్రగతిశీల చైతన్యాన్ని మేలు కొలపుతుందని, రంగుల తోట అనే కవిత ఇందులోని కవితలకు మేనిఫెస్టో లాంటిదని కొనియాడారు." మెలకువ తీరం "పుస్తకం పరిచయం చేసిన ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్ మాట్లాడుతూ ఇందులోని కవితల నేపథ్యం, కవి దృక్పథం గురించి వివరించారు. తెలంగాణ పల్లె ఆత్మను పట్టుకొని ఇక్కడి యాసను, భాషను చక్కని శిల్పంతో చిత్రించారు. అన్నారు. ఆత్మీయ అతిథి తెరసం జంటనగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు, ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్, కవులు సిహెచ్ ప్రకాశ్, సిరిగాద శంకర్, గారు పెరుముల కైలాస్, వడ్ల రమేష్, సాయిలు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు చింతల లింగం, అంజయ్య సి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు అందోళన చేపట్టాయి. మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను. ఆదివారం దగ్ధం చేశారు. మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, దేవరాజు, ఉస్మాన్, భాస్కర్, శ్రీరామ్ నాయక్, రాజు నాయక్, దేవరాజు, రవి, పద్మయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరైన చల్మెడ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండ లం సనుగుల గోవిందరాజుల స్వామివారి కల్యాణం ఆదివారం అంగ రంగ వైభవంగా జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశా రు. వారి వెంట మాజీ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు రాఘవరెడ్డి బైరగొని రమేష్, కరుణాకర్, రాజయ్య, గోపాల్ గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా షాహిదా - పీర్ మహమ్మద్‌ను ప్రకటించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మహిళల వినతి**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించగా, ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో 11వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా షాహిదా పీర్ మహమ్మద్ పేరును ఖరారు చేయాలని కోరుతూ సుమారు 50 మంది స్థానిక మహిళలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మహిళలు మాట్లాడుతూ వేరే వార్డుకు చెందిన వ్యక్తికి టికెట్ ఇస్తే ప్రతి చిన్న పనికీ ఇతర వార్డులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ వార్డుకు చెందిన వ్యక్తికే అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యల పరిష్కారం సులభమవుతుందని తెలిపారు. 11వ వార్డులో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో షాహిదా పీర్ మహమ్మద్ నిరంతరం కృషి చేస్తున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వార్డు ప్రజల్లో మంచి ఆదరణ కలిగిన వ్యక్తికి అవకాశం ఇస్తే, చందాలు వేసుకుని మరీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మహిళలు ధీమా వ్యక్తం చేశారు. వినతిని స్వీకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ విధివిధానాలు, వార్డు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమా న్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## ఉచిత కోచింగ్ ట్యూషన్ గ్రామంలో ప్రారంభించిన కన్నం సుదర్శన్

**సూర్యబోయినపల్లి**

మండలము అనంతపల్లి గ్రామనికి చెందిన వాగేశ్వరి కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్ పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పం తో గ్రామంలో ఆదివారం ఉచిత కోచింగ్, ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు సహకరించి పిల్లలని పంపించడం జరిగింది. గురుకులకి అప్లై చేసుకున్న విద్యార్థులకి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేసి శిక్షణ ఇవ్వడం జరు గుతుంది. ప్రతి ఒక్కరు 1వ తరగతి నుండి 12 వ తరగతి విద్యార్థులు ఈ ఉచిత ట్యూషన్,కోచింగ్ సెంటర్‌ను వినియోగించుకోగలరని సుదర్శన్ కోరారు.

## రైతులు ఎరువుల కొనుగోలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు**

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుండి ఎరువుల కొనుగోలు యాప్ అందుబాట్టులోకి వచ్చింది. ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందుగా బుకింగ్ చేసికోవాలి అని చందుర్తి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా సులభంగా అందించేందుకు ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ను ప్రవేశపెట్టింది. ఇకపై యూరియా ఎరువులు ఆఫ్‌లైన్‌లో విక్రయాలు ఉండవు. రైతులు తప్పనిసరిగా యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేయాలని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇల్లు రద్దు

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో మండలం లోని 177 ఇండ్లను రద్దు చేసినట్లు ఎంపీడీవో భీమ జయశిల తెలిపారు. బోయినపల్లి తోపాటు మండలంలో పలు గ్రామాలలో మొదటి విడత లో మంజూరైన ఇండ్ల నిర్మాణం చేపట్టని వారి మంజూరును రద్దు చేశారు. అనంతపల్లి 42, మండలంలోని పలు గ్రామా ల్లో 135 మొత్తం 177 ఇండ్లు రద్దు అయినట్లు ఈ సందర్భంగా తెలిపారు.